క్లుప్తంగా

అటవీ సంరక్షణ అందరి బాధ్యత


నివాళులర్పిస్తున్న అటవీ సిబ్బంది

రాపూరు: అటవీ సంరక్షణ అందరి బాధ్యతని ఫారెస్ట్ రేంజర్ రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం రాపూరు అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరవీరుల ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీరుల సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

సూళ్లూరుపేట: అటవీ అమరవీరులు సంస్మరణ దినోత్సవాన్ని శుక్రవారం పులికాట్ వన్యప్రాణి సంరక్షణ విభాగం సూళ్లూరుపేట డీఎఫ్‌ఓ పెరుమాళ్ల శామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. షార్ వై జంక్షన్ నుంచి డివిజనల్ ఫారెస్ట్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. శామ్యూల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గూడూరురూరల్: పట్టణ, మండల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏడీఈ ఎల్.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్లలో మరమ్మతులు, వీధుల్లో చెట్ల నరికివేత కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వెంకటగిరిరూరల్: పట్టణం, మండలంతోపాటు బాలాయపల్లె, డక్కిలి మండలాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈఈ రవిచంద్ర తెలిపారు.

చిల్లకూరు: మండలంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మునిశేఖర్ వెల్లడించారు.

బీసీ హాస్టళ్ల తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న వెంకటయ్య

సైదాపురం: మండల కేంద్రంలోని రెండు బీసీ వసతి గృహాలను జిల్లా బీసీ సంక్షేమాధికారి వెంకటయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలని ఆదేశించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

జగనన్నతోనే సంక్షేమం.. అభివృద్ధి




వాకాడు : జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, గూడూరురూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, డక్కిలి: మా నమ్మకం నువ్వే జగన్ కిట్‌లు పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- ఊరూరా 'వై ఏపీ నీడ్స్ జగన్'
- పథకాల డిస్‌ప్లే బోర్డుల ఆవిష్కరణ

"పేద విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా ఉండాలంటే రాష్ట్రానికి జగన్ కావాలి.. అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబనకు జగన్ కావాలి.. చిరు వ్యాపారులు సైతం పురోభివృద్ధి చెందాలంటే జగన్ కావాలి.. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చినందుకు ఏపీకి జగన్ మళ్లీ కావాలి.. దేశంలో మన రాష్ట్రాన్ని ముందంజలోకి తీసుకువచ్చినందుకు జగన్ మళ్లీ గెలవాలి.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నందుకు జగన్ మళ్లీ రావాలి.. అట్టడుగువర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్నందుకు జగన్ ఏపీకి తప్పనిసరిగా కావాలి" అని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నేతలు స్పష్టం చేశారు.

చిట్టమూరు: సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా మారారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కొనియాడారు. శుక్రవారం మండలంలోని ఆరూరు గ్రామంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కామిరెడ్డి రమేష్ రెడ్డి, దేవారెడ్డి సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య, వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య, వంకా రమణయ్య, లోకేష్ రెడ్డి, అనీల్ రెడ్డి, మనోహర్, కుమార్ పాల్గొన్నారు.

కోట: మండలంలోని చిట్టేడులో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు చేతులమీదుగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు.అనంతరం వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ రమణయ్య, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

వాకాడు: దుగరాజపట్నంలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు పాల్గొన్నారు. సంక్షేమ పథకకాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, వైస్ ఎంపీపీ వి.వెంకటరమణయ్య, సర్పంచ్ శ్రావణి, కొడవలూరు దామోదర్‌రెడ్డి, పెళ్లూరు కోటిరెడ్డి, ఏనుగు సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

గూడూరురూరల్: మండలంలోని కొమ్మనేటూరులో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొన్నారు. పార్టీ జెండా, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, జెడ్పీటీసీ సభ్యుడు ఊటుకూరు యామిని, వైఎస్సార్‌సీపీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, సర్పంచ్‌లు పాలేపు వెంకటమ్మ, బల్లి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చిల్లకూరు: మండలంలోని చేడిమాలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పాల్గొని సంక్షేమ పథకాల డిస్‌ప్లే ఆవిష్కరించారు. సర్పంచ్ పాలూరు ఎపద్మమ్మ, పార్టీ మండల కన్వీనర్ ఎద్దల మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య, ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, స్కావెంజర్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు వాకాటి ప్రభాకర్, పల్లమాల సర్పంచ్ కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సైదాపురం(వెంకటగిరి): పట్టణంలోని బంగారుపేటలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, సచివాలయాల మండల కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎస్.బాలయ్య, విప్ పూజారి లక్ష్మి, కౌన్సిలర్లు సుబ్బారావు, చెంచయ్య, శంకరయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

డక్కిలి (బాలాయపల్లి): బాలాయపల్లె సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పరిశీలిస్తే మన రాష్ట్రానికి మళ్లీ ఎందుకు జగనన్న సీఎంగా కావాలో అర్థమవుతుందన్నారు. ఎంపీపీ గూడూరు బాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, గోపిరెడ్డి, రాంబాబునాయుడు, రమేష్ చౌదరి, వెంకటరమణారెడ్డి, గోపాల్ యాదవ్, రామ్మూర్తి పాల్గొన్నారు.

వెంకటగిరిరూరల్: పట్టణంలోని సాలికాలని సచివాలయం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ చేతులమీదుగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. పార్టీ పట్టణ కన్వీనర్ జిఢిల్లీబాబు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, విప్ పూజారి లక్ష్మి, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్లు ప్రభావతి, వహిద, కల్యాణి పాల్గొన్నారు. మండలంలోని చిన్నన్నపేట గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ కాల్తిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనన్న ముఖ్యమంత్రి ఎందుకు కావాలని అనే కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు విజయలక్ష్మి, ఓజిలి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

నాయుడుపేటటౌన్: ఆర్ముగం నగర్ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక చేతులమీదుగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే ఆవిష్కరించారు. పార్టీ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, అర్బన్ జేసీఎస్ చైర్మన్ సీహెచ్ కుమార్, నాయకులు సాధు మోహన్, సచివాలయ కన్వీనర్లు జి.మోహన్ రావు, జి.హజరత్ పాల్గొన్నారు.

పెళ్లకూరు: దిగువచావలి గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్ బాబు, ఏఓ ప్రవీణ, సర్పంచ్ శ్రీపతి ధనలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం పాల్గొన్నారు.

కలువాయి: సచివాలయం-2 పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఒంటేరు విజయమ్మ, సర్పంచ్ దేచూరు పాల్గొన్నారు.

ఓజిలి: మండలంలోని అత్తివరం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, ఎంపీడీ రజనీకాంత్, ఎంపీపీ అరుణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: పట్టణంలోని రాఘవయ్యపేట సచివాలయంలో శుక్రవారం కళత్తూరు శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాఘవయ్యపేట సచివాలయం పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు రూ.14.40 కోట్లు అందించామని తెలిపారు. వైస్ చైర్మన్ చిన్నిసత్యనారాయణ, కౌన్సిలర్లు పముజుల విజయలక్ష్మి, మీజూరు రామకృష్ణారెడ్డి, షేక్ జబీనా, సచివాలయం కన్వీనర్ ఖాన్‌భాయ్ పాల్గొన్నారు.

నాయుడుపేట: మండలంలోని భీమవరం సచివాలయ పరిధిలో వివిధ పథకాలకు రూ.19.22 కోట్లకు పైగా ఖర్చు పెట్టినట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి వెల్లడించారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకట రమణారెడ్డి, రూరల్ జేసీఎస్ కన్వీనర్ కిషోర్ యాదవ్, వైస్ ఎంపీపీ నెలవల మమత పాల్గొన్నారు.

దొరవారిసత్రం: కొత్తపల్లి సచివాలయం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ నాగూరయ్య పాల్గొన్నారు.

గూడూరురూరల్: పట్టణంలోని చెన్నూరు-1 సచివాలయం వద్ద శుక్రవారం సాయంత్రం ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బాబురెడ్డి, ఇందుకూరు జనార్దన్‌రెడ్డి, శేషగిరి, మధిర సునీల్, జేసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

రాపూరు: స్థానిక బిట్-2 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాపకన్ను దయాకర్‌రెడ్డి,జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి,వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు నెల్లూరు రవీంద్రారెడ్డి , వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీ సభ్యుడు బుజ్జిరెడ్డి పాల్గొన్నారు.

సూళ్లూరుపేట రూరల్: దామానెల్లూరు సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలినిర్వహించారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ మురళి, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు రాజేశ్వరమ్మ, పాల్గొన్నారు.

దక్కిలి: మండలంలోని దగ్గవోలు సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెట్లూరు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీపీ జి.రాజశేఖర్ పాల్గొన్నారు.

సైదాపురం: సచివాలయం-2లో వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఎం.రవికుమార్, సర్పంచ్ వెందోటి శారద పాల్గొన్నారు.

తడ: అండగుండాలో శుక్రవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే నిర్వహించారు. ఎంపీపీ రఘురెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ముగం, డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.


వెంకటగిరిలో మున్సిపల్ చైర్‌పర్సన్ భానుప్రియ


నాయుడుపేటలో మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక


సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణలో నేతలు


సూళ్లూరుపేటలో..


భీమవరంలో..


రాపూరు : మాట్లాడుతున్న నెల్లూరు రవీంద్రారెడ్డి


చెన్నూరులో బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న నేతలు


సైదాపురం: బోర్డు ఆవిష్కరించిన రవికుమార్

ఈ-క్రాప్ నమోదుపై సామాజిక తనిఖీ


వేణుంబాకం ఆర్బీకే వద్ద పంట నమోదు పత్రాలు పంపిణీ చేస్తున్న వ్యవసాధికారులు

దొరవారిసత్రం: మండలంలోని పలు ఆర్బీకేల్లో ఈ-క్రాప్‌పై శుక్రవారం వ్యవసాయశాఖ అధికారులు సామాజిక తనిఖీలు నిర్వహించారు. ఏఓ జ్యోతిర్మయి మాట్లాడుతూ ఖరీఫ్‌కు సంబంధించి మొత్తం 2,496 ఎకరాలకు 911 మంది రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకున్నారన్నారు. ఈ మేరకు తుది జాబితాను ఆయా ఆర్‌బీకేల్లో ప్రదర్శించామని, రైతులకు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను సైతం అందజేస్తున్నట్లు వివరించారు.

సెలవు కోసం వినతి

గూడూరురూరల్: మున్సిపల్ కార్మికులకు ఆదివారం సెలవు రోజుగా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సీఐటీయు పట్టణ అధ్యక్షుడు బీవీ రమణయ్య, కార్యదర్శి ఎస్.సురేష్, కేవీపీఎస్ నాయకుడు ప్రసాద్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పెంచలప్రసాద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.రమేష్, దారా కోటేశ్వరరావు, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నూతన వస్త్రాలు


విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న ఎంఈఓ

సూళ్లూరుపేట: పట్టణంలోని సాయినగర్‌లో ఉన్న గిరిజన పాఠశాల విద్యార్థులకు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారు ఎంఈఓ శ్రీనివాసులు చేతులమీదుగా శుక్రవారం నూతన వస్త్రాలు, పంపిణీ చేశారు. దీపావళిని పురస్కరించుకుని మొత్తం 46 మంది పిల్లలకు దుస్తులతోపాటు టపాకాయలు, స్వీట్లు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, ఉష, సంస్థ ప్రతినిధి ఎంఎం చంద్రబాబు పాల్గొన్నారు.

కండలేరులో 11.283 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శుక్రవారం నాటికి 11.283 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు.హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీరు విడుదలచేస్తున్నట్లు వివరించారు.